ఓడీఎంఎస్ మాజీ చైర్మన్ చైర్మన్ కుమారుడి వివాహానికి హాజరైన బీఆర్ఎస్ నేతలు

ఓడీఎంఎస్ మాజీ చైర్మన్ కుమారుడి

పెళ్లి వేడుకల్లో బీఆర్ఎస్ నేతలు

మరిపెడ, మార్చి 6: ఉమ్మడి వరంగల్ జిల్లా ఓడీఎంఎస్ చైర్మన్, బీఆర్ఎస్ నాయకుడు కుడితి మహేందర్‌రెడ్డి కుమారుడు నరేన్‌రెడ్డి– శ్రేయరెడ్డి వివాహం గురువారం హైదరాబాద్‌లోని మొయినాబాద్‌లో జరగ్గా బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, హరీశ్‌రావు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత, మాజీ ఎంపీ మాలోత్ కవిత, మాజీ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్, మహబూబాబాద్ జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గుడిపుడి నవీన్ రావు హాజరై వధువరులను ఆశీర్వదించారు. వారి వెంట ఎమ్మెల్యేలు రాజేశ్వర్ రెడ్డి, జగదీష్ రెడ్డి, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్, రవీందర్‌రావు, పోచంపల్లి శ్రీనివాస్, మాజీ ఎమ్మెల్యేలు డీఎస్ రెడ్యానాయక్, శంకర్‌నాయక్, బానోత్ చంద్రవతి, బీఆర్ఎస్ నాయకులు డీఎస్ రవిచంద్ర, రామడుగు అచ్యుత్‌రావు, పర్కాల శ్రీనివాస్‌రెడ్డి, యళ్ల మురళీధర్‌రెడ్డి, అయూబ్ పాషా, రాంబాబు ఉన్నారు.

కొలంబియా అమ్మాయి, కేసముద్రం అబ్బాయికి పెళ్లి

కేసముద్రం, మార్చి 6: కొలంబియా దేశం అమ్మాయి, కేసముద్రం అబ్బాయి ప్రేమించుకొని పెద్దలను ఒప్పించి పెళ్లి పీటలు ఎక్కారు. మండల కేంద్రానికి చెందిన వేల్పుల రాజేశ్‌యాదవ్ – ప్రసన్నలత దంపతుల పెద్ద కుమారుడు సాయిచైతన్య కొన్నేళ్ల క్రితం ఆస్ట్రేలియాకు వెళ్లాడు. కొలంబియా దేశంలోని బోగోత సిటీకి చెందిన యుక్లేడీస్ ఖింతేరో – వోల్గా దంపతుల కుమార్తె రియా సైతం ఆస్ట్రేలియాకు వెళ్లింది. ఉద్యోగ రీత్య ఆస్ట్రేలియాలో స్థిరపడిన సాయిచైతన్య, రియా పరిచయం ప్రేమగా మారింది. ఇద్దరు వివాహం చేసుకోవాలనుకొని కుటుంబ సభ్యులకు తెలియజేశారు. వారు అంగీకరించడంతో

వివాహ తంతులో వధూవరులు

రియా అన్న, వదిన కొలంబియా నుంచి కేసముద్రం వచ్చారు. కేసముద్రంలో గురువారం ఎంకే కన్వెన్షన్ హాల్‌లో సాయి చైతన్య – రియాకు వేద మంత్రోచ్ఛరణలతో హిందూ సంప్రదాయం ప్రకారం వివాహం జరిపించారు.

కాంగ్రెస్ పార్టీకి సురేష్‌బాబు రాజీనామా

తొర్రూరు, మార్చి 6: పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీలో సంచలన పరిణామాలు జరుగుతున్నాయి. కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే యశస్వినీరెడ్డికి వ్యతిరేకంగా సోషల్ మీడియాలో గతంలో పోస్ట్ చేసినందుకు బహుజన నాయకుడు మాలోత్ సురేష్‌బాబును పోలీసులతో చిత్రహింసలకు గురిచేసిన విషయం తెలిసిందే. అందుకు నిరసనగా ఎల్‌హెచ్‌పీఎస్ ఆధ్వర్యంలో నిరసన తెలపడంతో

సురేష్‌బాబు

ప్రభుత్వం ఎస్సైని బదిలీ చేసింది. కాంగ్రెస్ పార్టీ నాయకుల ఒత్తిడిని తట్టుకోలేక చివరికి సురేష్‌బాబును కాంగ్రెస్ పార్టీలో చేర్చుకున్నారు. తాజాగా అతడు కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేశారు. తాను భావోద్వేగంతో కాంగ్రెస్‌లో చేరానని, బహుజనులకు సముచిత గౌరవం లభించలేదని, హక్కుల కోసం ప్రజా గొంతుకగా నిలిచేందుకు రాజీనామా చేసినట్లు తెలిపారు.

కాల్వల్లో నీళ్లు రాక ఎండుతున్న పంటలు

- వారం విడిచి వారం నీటి విడుదల
- నర్సింహులపేటలో అడుగంటిన భూగర్భ జలాలు

నర్సింహులపేట, మార్చి 6: కాల్వల్లో సాగునీరు వస్తుందనే ఆశతో యాసంగి సాగు చేసిన రైతులకు నిరాశ ఎదురైంది. గతంలో ప్రధాన కాల్వ నిండా సాగునీరు రాగా, ఇప్పుడు వారం విడిచి వారం నీరు వదులుతుండడంతో ఉప కాల్వల్లో నీళ్లు రాక పంటలు ఎండిపోతున్నాయి. ప్రభుత్వం, అధికారులు పట్టించుకోవడంలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పరిస్థితులు రోజురోజుకూ దిగజారిపోతున్నాయని, చివరి భూములకు నీరు అందక వరి, మక్కజొన్న పంటలు ఎండిపోతున్నాయని అంటున్నారు. ఎస్సారెస్పీ కాల్వలపై అధికారుల పర్యవేక్షణ కొరవడి

బొజ్జన్నపేటలో ఎండిపోయిన వరి పొలం

అడుగంటిన వ్యవసాయ బావి

చివరి భూములకు నీరు చేరక పంటలు ఎండుతున్నాయని రైతులు చెబుతున్నారు. భూగర్భ జలాలు అడుగంటడంతో బావుల్లో మట్టి తీయిస్తున్నారు. అయినా పంటలు పండుతాయనే నమ్మకం లేదని అంటున్నారు.

నాటు వేసిన ఎకరం ఎండిపోయింది

కాల్వ నీళ్లు వస్తాయనే ఆశతో ఎకరం వరి పొలం నాటు వేసిన. బావిలో ఉన్న నీటితో మొదట మంచిగనే పారింది. తీరా చేతికి వచ్చే సమయంలో నీరు లేక ఎకరం పొలం మొత్తం ఎండిపోయింది. రూ.25వేలు పెట్టుబడి పెట్టి నష్టపోయిన. కేసీఆర్ సారు ఉన్నప్పుడు నీళ్లు పుల్లుగా కాల్వ నిండుగా వచ్చేవి. ఇప్పుడు చుక్కనీరు వస్తలేదు. కాంగ్రెస్ వచ్చింది పంటలు ఖతమవుతున్నాయి. బుద్ధి తక్కువై ఓటు వేసిన. – గండు లచ్చయ్య, రైతు, బొజ్జన్నపేట

పండుతుందనే ఆశలేదు..

గతంలో నీళ్ల కోసం తిప్పలు పడింది లేదు. కేసీఆర్ ప్రభుత్వం లో ఎండా కాలం లో కాల్వ నిండుగా పుల్లుగ నీళ్లు వచ్చేవి. ఇప్పుడు వారం విడిచి వారం నీళ్లు వదులుతున్నారు. మా వరకు నీళ్లు రావడం లేదు. బంజర చెరువు ఎండిపోయింది. యాసంగిలో వేసిన వరి, పెసర ఎండిపోకుండా రూ.50 వేలు పెట్టి బావి తీపిస్తున్నా. అయినా పండుతుందనే ఆశ లేదు. మడి మడికి పైపు వేసి నీళ్లు పెడుతున్నా. ఇన్నేళ్లలో ఇలాంటి నీళ్ల కష్టం చూడలేదు. – అజ్మీరా రాజన్న, రైతు, గోపతండా

పాఠశాలలకు చేరిన వంటపాత్రలు

నర్సింహులపేట, మార్చి 6: మండలంలోని 8 ప్రాథమిక, 10 ప్రాథమికోన్నత, 2 ఉన్నతపాఠశాలలు, మోడల్ స్కూల్‌కు వంట పాత్రలు వచ్చినట్లు ఎంఈవో రామ్మోహన్‌రావు గురువారం తెలిపారు. మధ్యాహ్న భోజన పథకంలో వంట చేయడానికి వంట పాత్రలు మండల విద్యా వనరుల కేంద్రానికి వచ్చినట్లు పేర్కొన్నారు. ఈ పాఠశాలలకు 10, 30, 40, 50 కేజీల అన్నం వండే పెద్ద గిన్నెలు, కూర గిన్నెలు, కూర, సాంబారు బకెట్లు, గంటెలు, ప్లేట్లు, స్టీల్ బేషన్లు, వంట పాత్రలు వచ్చినట్లు వివరించారు.

పాఠశాలల వంట గిన్నెలు చూపుతున్న సిబ్బంది

నేడు ఉపాధి హామీ సామాజిక తనిఖీ

డోర్నకల్, మార్చి 6: ఉపాధి హామీ పథకం 15వ విడత సామాజిక తనిఖీ శుక్రవారం మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో నిర్వహించనున్నట్లు ఎంపీడీవో శ్రీనివాసరావు ఓ ప్రకటనలో తెలిపారు. ఉపాధి హామీ పథకం కింద ఏప్రిల్ 1, 2023 నుంచి మార్చి 31, 2024 వరకు మండలంలోని 30 గ్రామ పంచాయతీల్లో చేపట్టిన పనులను 15వ విడత సామాజిక తనిఖీ బృందం వివరించనున్నట్లు తెలిపారు.

జీపీ ట్రాక్టర్ తీసుకెళ్లిన మాజీ సర్పంచ్

- ఏడాదిగా పెండింగ్‌లో ఈఎంఐలు
- తనకు బ్యాంకు రుణం ఇవ్వడంలేదని ఆగ్రహం

దంతాలపల్లి, మార్చి 6: గ్రామ పంచాయతీ ట్రాక్టర్ లోన్ పెండింగ్ ఈఎంఐలు కట్టకపోవడంతో తన పేర ఉన్న ట్రాక్టర్‌ను మాజీ సర్పంచ్ తీసుకెళ్లిన ఘటన మండలంలో గురువారం జరిగింది. పంచాయతీ కార్యదర్శి మల్లికార్జున్ తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని బీరిశెట్టి గూడెం వీధుల్లో చెత్త తొలగించేందుకు సర్పంచ్ నెహ్రూ, గ్రామ పంచాయతీ కార్యదర్శి జాయింట్ రుణంతో స్థానిక యూనియన్ బ్యాంక్‌లో 2021లో ట్రాక్టర్ తీసుకున్నారు. దానికి సంబంధించిన రుణం సుమారు రూ.1లక్ష 99వేల బకాయి ఉంది. ఏడాది కాలంగా జీపీకి సరైన నిధుల్లేక

ట్రాక్టర్ తీసుకెళ్తున్న మాజీ సర్పంచ్ నెహ్రూనాయక్

ఈఎంఐలు చెల్లించలేకపోయారు. దీంతో తనకు కొత్త రుణం కావాలంటే బ్యాంక్ వారు ఇవ్వడం లేదంటూ గురువారం మాజీ సర్పంచ్ నెహ్రూ తన పేర ఉన్న ట్రాక్టర్‌ను తీసుకెళ్లాడు. ఈ విషయంపై పోలీస్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు పంచాయతీ కార్యదర్శి తెలిపారు.

రైలునుంచి పడి మృతి

కేసముద్రం, మార్చి 6: మండలంలోని ఇంటికన్నె – కేసముద్రం రైల్వేస్టేషన్‌ల మధ్య గురువారం గుర్తుతెలియని వ్యక్తి రైలు నుంచి పడి మృతిచెందాడు. జీఆర్‌పీ హెడ్ కానిస్టెబుల్ రాజు తెలిపిన వివరాల ప్రకారం.. గుర్తుతెలియని రైలునుంచి ప్రమాదవశాత్తు జారి పడి మృతిచెందాడు. సుమారు 35 ఏళ్ల వయస్సు ఉంటాడని, నలుపు లోయర్ పాయింట్, పసుపు రంగు టీషర్టు ధరించాడని, చాతిపై బీటీ అని పచ్చబొట్టుతో ఉన్నట్లు పేర్కొన్నారు. మృతదేహాన్ని ఎంజీఎం మార్చురీలో భద్రపరిచినట్లు తెలిపారు. 9441 55732, 8712658585 నంబర్లకు ఫోన్ చేయాలని సూచించారు.

ఇంటర్ సెకండియర్ పరీక్షలు ప్రారంభం

మహబూబాబాద్ రూరల్, మార్చి 6: ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సర పరీక్షలు గురువారం ప్రారంభమయ్యాయి. జిల్లాలో మొత్తం 20 పరీక్ష కేంద్రాల్లో ఇంటర్ సెకండియర్ తెలుగు, సంస్కృతం, హిందీ పరీక్షలు ప్రశాంతంగా

ముగిసినట్లు జిల్లా ఇంటర్మీడియట్ అధికారి మదార్‌గౌడ్ తెలిపారు. జిల్లాలో రెండోరోజు ఇంటర్ సెకండియర్ పరీక్షకు మొత్తం 4,298 మంది విద్యార్థుల్లో జనరల్ విభాగంలో 3,330 మందికిగాను 3,149 మంది హాజరైనట్లు వివరించారు. ఒకేషనల్ విభాగంలో 1,068 మందికి 1,015 మంది హాజరైనట్లు పేర్కొన్నారు. జనరల్ విద్యార్థులు 81 మంది, ఒకేషనల్ 53 మంది గైర్హాజరైనట్లు తెలిపారు.

తొర్రూరు విద్యార్థులకు రాష్ట్రస్థాయి గుర్తింపు

తొర్రూరు, మార్చి 6: తొర్రూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల జంతుశాస్త్ర విభాగానికి చెందిన విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచారు. ఈనెల 5న హైదరాబాద్ ఖైరతాబాద్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి 'జిజ్ఞాస స్టూడెంట్ స్టడీ ప్రాజెక్ట్' పోటీల్లో పాల్గొని, 'ఏ స్టడీ ఆన్ లెప్రసి ఇన్ తొర్రూరు డివిజన్, మహబూబాబాద్ డిస్ట్రిక్ – ఎన్ అనాలసిస్ అండ్ అసెస్మెంట్' అనే అంశంపై ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ ప్రాజెక్ట్‌కు జంతుశాస్త్ర విభాగాధిపతి డాక్టర్ తూము శారద మార్గదర్శకత్వం వహించగా, విద్యార్థులు పి.మమత, టి.అనుష్క, పి.శ్రుతి, ఎన్.స్వాతి, పి.కృపా పాల్గొన్నారు. తొర్రూరు డివిజన్‌లో కుష్టువ్యాధి వ్యాప్తి, కారణాలు, ప్రభావాలపై సమగ్ర అధ్యయనం చేసి, వివరాలను ప్రజెంటేషన్ రూపంలో సమర్పించారు. కళాశాల ప్రిన్సిపాల్ బీ రాములు జంతుశాస్త్ర విభాగాధిపతి తూము శారదను అభినందించారు. అధ్యాపక బృందం సభ్యులు వెంకటేశ్వర్లు, శాంతికుమార్, సుజాత, పార్వతి, సునీల్, శ్రీనివాస్, వాల్య నాయక్ పాల్గొన్నారు.

విద్యార్థులు, శారదను అభినందిస్తున్న ప్రిన్సిపాల్ రాములు

పది కిలోల గంజాయి పట్టివేత

మహబూబాబాద్ రూరల్, మార్చి 6 : గంజాయి తరలిస్తున్న వ్యక్తిని రూరల్ పోలీసులు గురువారం అరెస్ట్ చేశారు. రూరల్ సీఐ సర్వయ్య తెలిపిన వివరాల ప్రకారం.. గురువారం మధ్యాహ్నం రూరల్ ఎస్సై దీపికారెడ్డి మండల శివారులోని శనిగపురం వద్ద వాహనాలు తనిఖీ చేస్తున్నారు. ఒడిశా రాష్ట్రానికి చెందిన బరుణ బరడ్ అనే వ్యక్తి రైల్‌లో దిగి ఆటోలో తొర్రూరు వెళ్లాడు. పోలీసులను చూసి ఆటోలోని వ్యక్తి అనుమానంగా పారిపోయేందుకు యత్నించగా పోలీసులు వెంబడించి పట్టుకున్నారు. బ్యాగును తనిఖీ చేయగా రూ.5,05,100 విలువైన 10 కేజీల గంజాయి ఉండగా స్వాధీనం చేసుకున్నారు. సూరత్‌లోని వివిధ ప్రాంతాల నుంచి తెచ్చి అమ్ముతున్నట్లు తెలిపాడు. అతడిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు చెప్పారు.

శివలింగంపై సూర్యకిరణాలు

గూడూరు, మార్చి 6: మండల కేంద్రంలో కాకతీయుల నాటి శివాలయంలోని శివలింగాన్ని గురువారం సూర్యకిరణాలు అభిషేకం చేశాయి. ఏటా ఫాల్గుణ మాసంలో ఇలా శివలింగంపై సూర్యకిరణాలు పడతాయి. బుధవారం ఉదయం సూర్యుడు ఉదయించిన పది నిమిషాల తర్వాత మూడు నుంచి 5నిమిషాల పాటు సూర్యకిరణాలు పడినట్లు పూజారి సతీష్ పాండే తెలిపారు. మళ్లీ ఆరు నెలల తర్వాత శివలింగంపై సూర్యకిరణాలు ఇలాగే పడతాయని చెప్పారు. శుక్ర, శనివారాల్లో ఉదయం ఇలాగే శివలింగంపై సూర్య కిరణాలు పడతాయని పేర్కొన్నారు.

స్నేహితుడి కుటుంబానికి ఆర్థికసాయం

స్నేహితుడి కుటుంబానికి ఆర్థికసాయం చేస్తున్న స్నేహితులు

మరిపెడ, మార్చి 6: ఇటీవల గుండెపోటుతో మరణించిన గుడిసె శ్రీనివాస్ కుటుంబానికి బాల్య స్నేహితులు గురువారం రూ.21వేలు ఆర్థికసాయం అందించారు. గండి వీరభద్రం, గండి చంద్రబాబు, గడ్డం విజయలక్ష్మి, తాళ్లపల్లి ఉమారాణి, గర్రెపల్లి కాంతారావు, ఉల్లి రవికుమార్, బానోత్ హరి, లింగోజి పరిపూర్ణాచారి, సంకపద్మ, ఊర్లుగొండ రాంబాబు, నల్లమాస రవి, ఉమ, గండి వెంకటేశ్వర్లు, బత్తెం రమేష్, రాగం వెంకటేశ్వర్లు, ఉల్లి శేఖర్, ఎండి గౌస్ పాషా, రేఖ కృష్ణమూర్తి, తాళ్లపల్లి కమలాకర్ పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME

I, **VISLAVATH VIJENDAR S/o. Sakru Nayak,** R/o. H.No. 2-3/9, Kasimdevipet Village, Mulugu Mandal, Mulugu Dist. My Daughter name Changed from **VISLAVATH PRANVITHA** to **VISLAVATH PRAKRUTHI** for all purposes.

WANTED

jobs Apply Now!

★లేడీ టెలికాలర్స్, బ్యాగ్‌రౌండ్ పెయింటర్స్, కార్టూన్స్ వేసే ఆర్టిస్టులు వెంటనే కావలెను. సంప్రదించండి: 8074288199, హైదరాబాద్.
NT-329857

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777961
WARANAGAL
9182777556
JAYASHANKAR BHUPALPALLY
9182777135
MULUGU
9182777135
MAHABUBABAD
9182777557
JANGAON
9182777565

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

మహబూబాబాద్ రూరల్, మార్చి 6 : మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం ఆధ్వర్యంలో గురువారం కలెక్టరేట్‌లో క్రీడా పోటీలు నిర్వహించారు. ప్రతిభ కనబరిచిన నిలోఫర్, కల్యాణి, ప్రసన్న, సంధ్యారాణికి కలెక్టర్ బహుమతులు అందజేశారు. మహ్మద్ రఫీ, ధనమ్మ, ప్రసాద్, డాక్టర్ రాజేంద్రప్రసాద్, సోమ్లానాయక్, ఆజ్మీ పాల్గొన్నారు.

రైలునుంచి పడి గుర్తుతెలియని వ్యక్తి మృతి

కేసముద్రం, మార్చి 6: మండలంలోని ఇంటికన్నె – కేసముద్రం రైల్వేస్టేషన్‌ల మధ్య గురువారం గుర్తుతెలియని వ్యక్తి రైలు నుంచి పడి మృతిచెందాడు. జీఆర్‌పీ హెడ్ కానిస్టెబుల్ రాజు తెలిపిన వివరాల ప్రకారం.. గుర్తుతెలియని రైలునుంచి ప్రమాదవశాత్తు జారి పడి మృతిచెందాడు. సుమారు 35 ఏళ్ల వయస్సు ఉంటాడని, నలుపు లోయర్ పాయింట్, పసుపు రంగు టీషర్టు ధరించాడని, చాతిపై బీటీ అని పచ్చబొట్టుతో ఉన్నట్లు పేర్కొన్నారు. మృతదేహాన్ని వరంగల్ ఎంజీఎం మార్చురీలో భద్రపరిచినట్లు తెలిపారు. వివరాలు తెలిసిన వారు 944155732, 8712658585 నంబర్లకు ఫోన్ చేయాలని సూచించారు.

గార్లలో మణుగూరు ఎక్స్‌ప్రెస్ హాల్టింగ్

గార్ల, మార్చి 6: గార్ల రైల్వేస్టేషన్‌లో మణుగూరు ఎక్స్‌ప్రెస్ రైలు హాల్టింగ్ కల్పిస్తున్నట్లు రైల్వే ఉన్నతాధికారులు శుక్రవారం తెలిపారు. గతంలో గార్ల రైల్వేస్టేషన్‌లో ఆగిన మణుగూరు ఎక్స్‌ప్రెస్ యథావిధిగా హాల్టింగ్ కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు.

ఉరేసుకొని ఒకరి ఆత్మహత్య

బయ్యారం, మార్చి 6: కుటుంబ కలహాలతో ఓ వ్యక్తి ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్న ఘటన మండలంలోని కొత్తపేటలో గురువారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. జలగం అన్వేశ్(38) లారీడ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. భార్యతో గొడవ కావడంతో మనస్తాపం చెంది ఇంట్లో ఎవరూ లేని సమయంలో సీలింగ్ ఫ్యాన్‌కు చీరతో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడి తల్లి ఉపేంద్ర ఫిర్యాదు మేరకు ఎస్సై తిరుపతి కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు.

అన్వేశ్ (ఫైల్)

కుటుంబసభ్యులకు యువతి అప్పగింత

కాజీపేట, మార్చి 6 : తల్లి మందలించడంతో ఇంట్లో నుంచి పారిపోయి వచ్చిన ఓ (విద్యార్థి) యువతి రైలుకింద పడి ఆత్మహత్య చేసుకుంటున్నానని తండ్రికి సమాచారం ఇచ్చింది. కాగా, విషయం తెలుసుకున్న కాజీపేట జీఆర్పీ సిబ్బంది వెదికి పట్టుకుని తిరిగి తండ్రికి అప్పగించారు. వివరాల్లోకి వెళ్తే.. మహబూబాబాద్ జిల్లా, సంక్రియా తండాకు చెందిన భూక్యా శ్రీను కూతురు నందిని(19) హాస్టల్‌లో ఉండి బీటెక్ చదువుతున్నది. ఇంటికి వచ్చిన నందినికి వివాహం చేస్తామని తల్లి చెప్పడంతో తల్లీకూతుళ్ల మధ్య గొడవ జరిగింది. నందిని ఎవరికీ చెప్పకుండా బుధవారం కాజీపేట రైల్వే స్టేషన్‌కు చేరుకుంది. ఓ ప్రయాణికుడి మొబైల్ నుంచి తండ్రి శ్రీనుకు ఫోన్ చేసి తాను కాజీపేట రైల్వేస్టేషన్‌లో ఉన్నానని, రైలుకింద పడి ఆత్మహత్య చేసుకుంటున్నానని చెప్పింది. శ్రీను వెంటనే మహబూబాబాద్ పోలీసులకు జరిగిన విషయం చెప్పాడు. వారు కాజీపేట జీఆర్పీ సిబ్బందికి సమాచారం అందించారు. కాజీపేట రైల్వే ఆర్ఆర్ఐ క్యాబిన్ సమీపంలో రైల్వే యార్డులో ఆత్మహత్య చేసుకునేందుకు సిద్ధంగా ఉన్న నందినిని గుర్తించి జీఆర్పీ స్టేషన్‌కు తరలించారు. కౌన్సెలింగ్ చేసి తండ్రికి అప్పగించామని తెలిపారు.

జూనియర్ కాలేజీ ఏర్పాటు చేయాలి

కురవి, మార్చి 6: మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కాలేజీ ఏర్పాటు చేయాలని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో గురువారం స్థానిక ఉన్నత పాఠశాల ఎదురుగా ఖమ్మం జాతీయ రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. సంఘం జిల్లా అధ్యక్షుడు గంధసిరి జ్యోతిబసు మాట్లాడుతూ కురవిలో శిథిలావస్థలో ఉన్న హైస్కూల్ భవనాన్ని కూల్చిన స్థలంలో జూనియర్ కాలేజీ నిర్మించాలని డిమాండ్ చేశారు. ఇంటర్మీడియట్ చదవాలంటే ఖమ్మం, వరంగల్, మానుకోటకు వెళ్లాల్సి వస్తోందని తెలిపారు. కొలిపాక వీరేందర్, గణేశ్, వాసు, వినయ్, మనీష్, రామ, నందీశ్వర్, వంశీ, అరుణ్, పృథ్వీ పాల్గొన్నారు.

Office of the Executive Engineer, TGMSIDC Division, Warangal
H.No. 2-11-324/1. Beside Govt. CD&TB Hospital, Hanamkonda 506 009.
Phone No. 0870-2455769, Email Id: eetsmsidcwgl@gmail.com

Tender Notice No. 7/EE/TGMSIDC/WGL/2024-25/, Dated: 06-03-2025

Tender invited through e-procurement platform for the following works **"1)** Providing of Street Lights with Poles and Armoured Cable at Area Hospital Bhupalpally in Jayashankar Bhupalpally **2)** Repairs and Renovation to PHC Kaleshwaram at at Kaleshwaram in Jayshankar Bhupalapally District (Reserved for SC Category) **3)** Purchase and Install (04) body freezer boxes to Government General Hospital Bhupalpally. Two (02) for CHC Mahadevupr and Two (02) for Government Medical College, Jayashankar Bhupalpally **4)** Providing 03 No's new Refrigeration Units in place of irrepairable Air Conditioners for the old Central Medicine Stores at Hanamkonda District. The other details can be seen at website https://tender.telangana.gov.in.

Sd/- **EXECUTIVE ENGINEER, TGMSIDC DIVISION, Warangal.**

హాల్ టికెట్స్ డౌన్‌లోడ్ చేసుకోవాలి

కురవి, మార్చి 6: ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలల్లో ఆరో తరగతికి ప్రవేశపరీక్ష ఈనెల 16న ఉంటుందని, దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు ఈనెల 7వ తేదీ నుంచి వెబ్‌సైట్ నుంచి హాల్ టికెట్లను డౌన్‌లోడ్ చేసుకోవాలని సీరోలు, కురవి ఈఎంఆర్ఎస్ పాఠశాలల ప్రిన్సిపాల్స్ సంతోష్ సోని, బి.లాలు గురువారం వేర్వేరు ప్రకటనల్లో పేర్కొన్నారు. విద్యార్థులు టీఎస్ఈఎంఆర్ఎస్.సీజీజీ.జీవోవీ.ఇన్ అనే వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవాలని సూచించారు.

3,500 కాంటా.. 5వేల బస్తాలు వాయిదా

- కేసముద్రం మార్కెట్‌లో మిర్చి రైతుల ఇబ్బందులు
- రోజుల తరబడి పడిగాపులు
- నేటి నుంచి మూడు రోజులు సెలవులు

కేసముద్రం, మార్చి 6: స్థానిక మార్కెట్‌లో మిర్చి కొనుగోళ్లు ఆలస్యంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. బుధవారం సుమారు 5వేల బస్తాలు రాగా వ్యాపారులు టెండర్ వేసి మధ్యాహ్నం కాంటాలు నిలిపివేశారు. కాంటాలు పెట్టాలని అదేరోజు రాత్రి రైతులు ఆందోళనకు దిగారు. మార్కెట్ అధికారులు, పోలీసులు ఆందోళన చేస్తున్న రైతులకు సర్ది చెప్పి ఆందోళన విరమింపజేసిన విషయం తెలిసిందే. 1500 బస్తాలు కాంటాలు నిర్వహించిన తర్వాత మిగతా 3,500 బస్తాల కాంటాలను గురువారానికి వాయిదా వేశారు. గురువారం ఉదయం మార్కెట్ గేట్లకు తాళం వేయగా మిర్చి, మక్కజొన్నల లోడ్‌లతో వచ్చిన వాహనాలు రోడ్డుపై బారులు తీరాయి. ఈ క్రమంలో ప్రజలు ఇబ్బందులు పడ్డారు. దీంతో గేట్లకు ఉన్న తాళం తీసి రోడ్డుపై ఉన్న మిర్చి, మక్కజొన్న లోడ్ వాహనాలను యార్డులోకి పంపారు. 3,500 బస్తాల మిర్చికి కాంటాలు నిర్వహించారు. కాగా, గురువారం మరో 5వేల బస్తాల మిర్చి విక్రయానికి రాగా ఆలస్యంగా సాయంత్రం టెండర్ వేశారు. దీంతో కాంటా పెట్టడం శుక్రవారానికి వాయిదా వేశారు. ఈ–నామ్ ప్రకారం రైతుల పంట ఉత్పత్తులకు కాంటాలు నిర్వహించిన తర్వాత ఆన్‌లైన్‌లో లేదా చెక్కు ద్వారా నగదు చెల్లించాల్సి ఉండగా వ్యాపారులు నేరుగా నగదు చెల్లించి, కమీషన్ పేరుతో 2శాతం కోత విధిస్తుండటంతో రైతులు ఆర్థికంగా నష్టపోతున్నారు.

పడిగాపులు పడుతున్న రైతులు

పంట ఉత్పత్తులను మార్కెట్‌కు వచ్చినరోజే కాంటాలు పెట్టి అదేరోజు రైతులను ఇంటికి పంపాల్సి ఉండగా టెండర్, కాంటాలు ఆలస్యంతో రైతులు రోజుల తరబడి పడిగాపులు పడుతున్నారు. బుధవారం వచ్చిన మిర్చి

మార్కెట్‌కు విక్రయానికి వచ్చిన మిర్చి

బస్తాలను గురువారం కాంటాలు నిర్వహించగా, గురువారం వచ్చిన బస్తాలు కాంటాలు పెట్టడం శుక్రవారానికి వాయిదా వేశారు. దీంతో రైతులు రెండు రోజుల పాటు మార్కెట్‌లోనే పడిగాపులు పడుతున్నారు. ఎండ తీవ్రత, యార్డులో దుమ్ము, మిర్చి ఘాటుతో ఇబ్బందులు పడుతున్నారు. కాగా, మిర్చి భారీగా విక్రయానికి వస్తుందని శుక్రవారం మార్కెట్‌కు సెలవు ప్రకటించారు. 7న సెలవు ప్రకటించగా, శని, ఆది వారాల్లో సాధారణ సెలవులు ఉండగా, మళ్లీ వరుసగా మూడు రోజులపాటు సెలవులు రానున్నాయి. శుక్రవారానికి వాయిదా పడ్డ 5వేల బస్తాల మిర్చికి కాంటాలు వేయనున్నారు.

మూడు రోజులుగా..

మార్కెట్‌కు బుధవారం పది బస్తాల మిర్చి విక్రయానికి తీసుకువచ్చాను. టెండర్ ఆలస్యం చేసి, కాంటాలు రేపు నిర్వహిస్తామని అధికారులు అంటున్నారు. మూడు రోజులుగా మార్కెట్‌లోనే ఉండాల్సి వచ్చింది. దుబ్బు, మిర్చి ఘాటుకు దగ్గి దగ్గి గొంతు నొప్పి వస్తోంది. శరీరం మొత్తం మండుతోంది. దుబ్బు లేవకుండా నీళ్లు కూడా చల్లడం లేదు. కాంటాలు త్వరగా న